# EXPERIMENT – 1

# FLAME TEST

**ఉద్దేశ్యము :** జ్వాల పరీక్షను ఉపయోగించి థర్మో ప్లాస్టిక్‌లు మరియు థర్మో సెట్టింగ్ ప్లాస్టిక్‌లను గుర్తించుట.

**కావలసినవి :** స్పిరిట్ బర్నర్, అగ్గి పెట్టె, పట్టు కారు, వివిధ ప్లాస్టిక్ నమూనాలు (దువ్వెన, టూత్ బ్రష్, పగిలిన బకెట్ ముక్క, వంట పాత్రల పిడి, విద్యుత్ స్విచ్, మెలమైన్ ముక్క, ప్లాస్టిక్ కప్పు, వాటర్ బాటిల్, పాల ప్యాకెట్ కవరు, వాటర్ పైపు ముక్క, పాలిథీన్ కవరు)

**సిద్ధాంతం :** వేడిచేసినపుడు ముడుచుకుపోయే, వంచడానికి వీలయ్యే ప్లాస్టిక్‌లను థర్మోప్లాస్టిక్‌లు అంటారు.

వేడిచేయడం ద్వారా మృదువుగా మార్చలేనటువంటి ప్లాస్టిక్‌లను థర్మోసెట్టింగ్ ప్లాస్టిక్‌లు అంటారు.







**విధానము :**

1. స్పిరిట్ బర్నర్‌ను వెలిగించాలి.
2. పట్టు కారు సహాయంతో ఒక ప్లాస్టిక్ దువ్వెన ముక్కను పట్టుకుని స్పిరిట్ బర్నర్ పై జ్వాల మీద ఉంచాలి.
3. జ్వాల మీద వేడెక్కిన ప్లాస్టిక్ ముక్కలో జరిగే మార్పులను గమనించాలి.
4. పరిశీలనలను పట్టికలో నమోదు చేయాలి.
5. ఇదే విధంగా మిగిలిన ఇవ్వబడిన నమూనాలకు జ్వాల పరీక్షను నిర్వహించి పరిశీలనలను నమోదు చేయాలి.

ignitephysics.weebly.com

**పరిశీలనలు :**

| క్రమ సంఖ్య | ప్లాస్టిక్ నమూనా | మెత్తబడినది / కాలిన వాసనతో మండినది / తర్వాత గట్టిపడినది | థర్మోప్లాస్టిక్ / థర్మోసెట్టింగ్ ప్లాస్టిక్ |
|---|---|---|---|
| 1. | దువ్వెన | | |
| 2. | టూత్ బ్రష్ | | |
| 3. | పగిలిన బకెట్ ముక్క | | |
| 4. | వంట పాత్రల పిడి | | |
| 5. | విద్యుత్ స్విచ్ | | |
| 6. | మెలమైన్ ముక్క | | |
| 7. | ప్లాస్టిక్ కప్పు | | |
| 8. | వాటర్ బాటిల్ | | |
| 9. | పాల ప్యాకెట్ కవరు | | |
| 10. | వాటర్ పైపు ముక్క | | |
| 11. | పాలిథీన్ కవరు | | |

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

**జాగ్రత్తలు :**

- ఈ ఫ్లేమ్ టెస్ట్ చేయునపుడు వెలువడే పొగలను పీల్చకుండా ఉండడానికి మాస్క్ ధరించడం మంచిది.
- స్పిరిట్ బర్నర్ పై వేడి చేసేటపుడు జాగ్రత్త అవసరం.

**ఫలితము :** ఇవ్వబడిన ప్లాస్టిక్ నమూనాలను జ్వాల పరీక్షను ఉపయోగించి థర్మో ప్లాస్టిక్‌లు మరియు థర్మో సెట్టింగ్ ప్లాస్టిక్‌లుగా వర్గీకరించుట జరిగినది.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

ignitephysics.weebly.com